# స్వతంత్ర భారత జనని

**పల్లవి:** స్వతంత్ర భారత జననీ-నీకిదె, నితాంత నవ నీరాజనము |____ 2
అశేష పూజా శిరీషములతో, అగణిత నర నారీ జనము ||
|| స్వతంత్ర ||

**చరణం-1:** వదలెను చిర దాస్య శృంఖలమ్ములు, చెదరెను దైన్య తమ: పటలమ్ములు |___ 2
ఆ సేతు హిమనగమ్మొక పొంగై, అలముకున్నదానంద తరంగము || ____ 2
|| స్వతంత్ర ||

**చరణం-2:** త్యాగమూర్తియౌ మహాత్ముడొసగిన, శాంత్యహింసలే సదాశయములుగ |____ 2
సకల వసుంధరనేకము సేయగ, అకళంకులమై ప్రతినలు సేతుము ||____ 2
|| స్వతంత్ర ||